10ATP27_10ATP27.qxd 21-03-2025 PM 11:51 Page 1



# ఆర్ఎంపి వైద్యం వికటించి మూడేళ్ల చిన్నారి మృతి

రాయదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త:



మృతి చెందిన చిన్నారి అనుశ్రీ

ఆర్ఎంపి వైదనం వికటించి మూడేళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంకాలం పట్టణంలో చోటు చేసుకుంది. గుమ్మఘట్ట మండలంలోని గలగల గ్రామానికి చెందిన లక్ష్మి, వన్నూరుస్వామి దంపతుల మూడవ కుమార్తె అనుశ్రీ(03) అనే చిన్నారికి జ్వరం ఉండటంతో శుక్రవారం సాయంకాలం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఖలీల్ డాక్టర్ క్లినిక్కు తీసుకువచ్చారు. ఆ క్లినిక్లో ఓ ఆర్ఎంపి డాక్టర్ ఆ చిన్నారికి వైద్యం చేశాడు. ఆ చిన్నారికి బెల్డ్ టెస్ట్ చేయించి టైయిఫాయిడ్ ఉందని నిర్ధారించి సెలైయిన్ కూడా ఎక్కించాడు. ఈ వైద్యం వికటించడంతో ఆ చిన్నారి పరిస్థితి విషమించడంతో ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలని ఆర్ఎంపి వైద్యులు సూచించాడు. వెంటనే బంధువులు ఆ చిన్నారిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆ చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు తిరిగి ఖలీల్ క్లినిక్కు వచ్చి తమ పాప మృతికి కారణమేమి అంటూ ఆర్ఎంపి వైద్యున్ని నిలదీశారు. ఆర్ఎంపి వైద్యుడు చేసిన వైద్యం వల్లే తమ చిన్నారి మృతి చెందినట్లు ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆరోపించారు.

# నాటుసారా రహితంగా ఏపి చేయడానికే నవోదయ 2.0

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ రేవతి

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో మరియు జిల్లాలో నాటు సారా రహితంగా ఆంధ్రప్రదేశ్ చేయడానికి నవోదయ 2.0 కార్యక్రమం చేయడానికి ఎక్సైజ్ శాఖ సంకల్పించిందని అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం బార్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్లకు నవోదయం 2.0ను అమలు చేయడానికి, గ్రామ సభలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచి గ్రామ కమిటిలు ఏర్పాటు చేసి నాటు సారా తయారీ మరియు అమ్మకాలు జరిపే గ్రామాల్లో నాటుసారా రహితంగా తీర్చిదిద్దడానికి వారికి సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పాత కేసులలో ఉన్న ముద్దాయిలను తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి బైండోవర్ చేయాలని సూచించారు. బార్డర్ మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ కి కూడా కర్ణాటక రాష్ట్రం సరిహద్దుల్లో విజిబుల్ పోలిసింగ్ చేసి కర్ణాటక మద్యం రాకుండా పెట్రోలింగ్ మరియు దాడులు చేసి నిరోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ హసీనాబాను మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తెలుగుదేశం నాయకులు



భూమి పూజ చేస్తున్న దేశం నాయకులు

రొద్దం. మార్చి 21 ప్రభాతవార్త.

మండల కేంద్రమైన రొద్దంలో చాలాకాలంగా కమ్యూనిటీ మరుగుదొడ్లు లేక ప్రయాణికులు ఇతర గ్రామాల నుండి వచ్చే వర్తకులు ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు విషయాన్ని తెలుగుదేశం నాయకులు గుర్తించి బీసి సంక్షేమశాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకుపోగా వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు మండల ప్రజా పరిషత్ నిధులతో తెలుగుదేశం నాయకులు శుక్రవారం భూమిపూజ కార్యక్రమంఏర్పాటు ప్రజలకుఎల్లవేళలా మరుగు దొడ్లు అందుబాటులో ఉండే విధంగా త్వరితగతిన పనులను పూర్తి చేయాల ని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేశం నాయకులు మాధవ నాయుడు నరహరి రెడ్డి వారి మంజునాథ్ ఈ సి హరీష్, సిద్ధన్న చంద్రశేఖర్ అశ్వర్థ నారాయణనరసింహమూర్తి అక్బర్ పెద్ద చికెన్ రెడ్డి ఆదిశేషు రామాంజనేయులు అంజినప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

## జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ

శింగనమల, మార్చి 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం, ఆకులేడు రైతు సేవా కేంద్రాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమా మహేశ్వరమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అఫేర్ రైతు రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో కర్ణాటకం పల్లి, నరసాపురం, పెద్ద జలాలపురం, సలకం చెరువు, బుడ్డేపల్లి, మట్లగొంది, నిదనవాడ గ్రామాల్లో జాయింట్ ఎల్పిలు మినహా, మిగిలిన భూములకు రైతు రిజిస్ట్రేషన్ అవుతోందని వ్యవసాయ సిబ్బంది రైతు రిజస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్కుమార్, ఏఈఓ అక్కమ్మ, ఎంపిఈఓ జయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిదే

అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.చెన్నోళ్ళ తిరుపాలు మాట్లాడుతూ.. మాదిగల 30 సంవత్సరాల పోరాటాల లక్ష్యం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును రాష్ట్ర యూనిట్గా మంత్రిమండలిలో, అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో, ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి సహకరించిన మంత్రులకు, శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సింగనమల పాండు, నాగభూషణం, వెంకటేష్గౌడ్, భాను ప్రకాష్, హరి, ఆనంద్, రామంజి, బాష, రాధిక, శ్యామల బేబీ, అంజలి, శివా,రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి

## -ఇంగ్లీష్ పరీక్షకు 13 మంది గైర్హాజరు



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 21 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి కిష్టప్ప పరీక్షా కేంద్రాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఇంగ్లీష్ సబ్జెక్ట్ పరీక్షకు 13 మంది విద్యార్థులు హాజరు కాలేదని మండల విద్యాశాఖాధికారులు గోపాల్, జాన్ రెడ్డప్పలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని 5 సెంటర్లను ఆయన తనిఖీ చేస్తూ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. శుక్రవారం జరిగిన పరీక్షలకు 5 సెంటర్ల పరిధిలో 1097 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా 1084 మంది హాజరు కాగా 13 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఇఓ హెచ్చరించారు.

# మానవత్వం చాటుకున్న కోరేవాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## -ఆర్డీటి సంస్థకు రూ.30,116 విరాళం



విరాళం అందచేస్తున్న విద్యార్థులు

గోరంట్ల, మార్చి 21 ప్రభాతవార్త

సమాజ సేవ కోసం స్థాపించిన ఆర్డీటి సంస్థ పిలుపునిచ్చిన ఇండియా ఫర్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సాటి మనిషికి సాయం అందించు అన్న పిలుపుమేరకు గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల తరపున విద్యార్థుల తల్లిదండ్రుల సహాయంతో శుక్రవారం 30,116 రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళ మొత్తాన్ని ఆర్డీటి సంస్థ ప్రతినిధులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆర్డీటి సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే సేవాబావాన్ని అలవర్చుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ, కృష్ణవేణి, శ్రీదేవి, ఆర్డీటి సంస్థ ప్రతినిధి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక పద్ధతి నిర్మూలనకై జనజాగృతి సంచార వాహనానికి శ్రీకారం



బాల కార్మిక పద్ధతి నిర్మూలనకై జాగృతి కల్పించే సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమనె

బళ్లారి, మార్చి21, ప్రభాతవార్త;

బాలకార్మిక పద్ధతి నిర్మూలనకై జనజాగృతి సంచార వాహనానికి జిల్లా న్యాయసేవల ప్రాధికారం సభ్యుడు, సీనియర్ సివిల్ న్యాయమూర్తి రాజేష్ హొసమనె, ఏడీసీ మహమ్మద్జుబేర్లు శుక్రవారంనాడు పచ్చజెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, జిల్లా లీగల్ సెల్ అథారిటీ, జిల్లా కార్మికశాఖల సంయుక్తాధ్వర్యంలో జిల్లా బాలకార్మిక సొసైటీ కార్యాలయం ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరపు ఎస్సీఎస్పీ, టీఎస్పీ నిధుల కింద జిల్లాలోని ఐదు తాలూకాల పరిధిలో వివిధ గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో బాలకార్మిక, కిశోర కార్మికుల పద్ధతి నిర్మూలన గురించి జాగృతి కల్పించే సౌండ్ సిస్టంతో కూడిన ఆటో ప్రచార వాహనం ఈనెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు సంచరిస్తుందని న్యాయమూర్తి రాజేష్హొసమనె తెలిపారు. పిల్లలను విద్యాభ్యాసం నుంచి దూరం చేయకూడదన్న నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, ఎటువంటి పరిస్థితుల్లోనూ మైనార్టీ తీరని పిల్లలను పనికి పంపకూడదని, పిల్లలచే పని చేయించుకోవడం శిక్షార్హులవుతారని, పిల్లలకు బాల్యం, ఆరోగ్యం, విద్యను తల్లిదండ్రులు అందించాలని చెప్పారు. ఏడీసీ మహమ్మద్జుబేర్ మాట్లాడుతూ బాల కార్మిక పద్ధతి నిర్మూలనతో సమాజం అభివృద్ధికి నాంది పలుకుతుందని, బాల కార్మికుల్ని పని నుంచి విముక్తి చేసి పాఠశాలలకు పంపాలని చెప్పారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలను హోటళ్లు, ఫ్యాక్టరీలు తదితర చోట్ల కార్మికులుగా చేర్చుకోకూడదని, ఒకవేళ అలా చేస్తే వారిపై క్రిమినల్ కేసుల్ని నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా బాలకార్మిక యోజనాధికారి ఎ.మౌనేష్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంలో కార్మికశాఖ అధికారి సిద్ధప్ప, జిల్లా పిల్లల రక్షణశాఖ అధికారులు, తాలూకా కార్మికశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కెజిబివిలో ప్రవేశం కోసం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ

## - కెజిబివిప్రిన్సిపాల్ గీతారాణి

శింగనమల, మార్చి 21 ప్రభాతవార్త



కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి

మండల కేంద్రంలోని కెజిబివిలో ప్రవేశాల కోసం శనివారం నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి తెలిపారు. శుక్రవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 2025-26 విద్యా సంవత్సరానికిగాను, 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని, అనాధలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద ఎస్సీ, ఎస్టీ, బిసి,మైనార్టీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడుతాయన్నారు. ఎంపికైన వారికి ఫోన్ ద్వారా మెసేజ్ అందుతుందని, సంబంధిత పాఠశాల బోర్డులో నేరుగా చూడవచ్చున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే 9398421519 నెంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# పుట్టపర్తి మున్సిపాలిటీ త్రాగునీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే

పుట్టపర్తి టౌన్, మార్చ్ 21, ప్రభాతవార్త



ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్న అధికారులు

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని పెద్ద బజారు, పీర్ల సావిడి తదితర ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి పై మహిళలు రోడ్డు ఎక్కిన విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అత్యంత సీరియస్ అంశంగా పరిగణించారు. పుట్టపర్తి లో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణం ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతమైతే శాఖాపరమైన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని నీటి ఎద్దడి ఉన్న ఆయా కాలనీలను ముందస్తుగా గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ విషయాలపై తన దృష్టికి లేదా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి లో త్రాగునీటి ఎద్దడి పై మీడియాలో వచ్చిన కథనంపై స్పందించి పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ,త్రాగునీటివిభాగం అధికారులతో విజయ వాడ నుంచి ఫోన్ద్వారా ప్రత్యేకంగా అడిగితెలుసుకున్నారు. ప్రజల సమస్య లపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రధాన సమస్యలైన త్రాగునీరు, పారిశుద్ధం, వైద్యం వంటి విషయాల్లో అధికారులు బాధ్యత లేకుండా వ్యవహరిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పుట్టపర్తి మున్సిపల్ అధికారులు సంబంధిత ప్రాంతాల్లో ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేశారు. సంబంధిత కాలనీలో కాలిపోయిన మోటార్లను వెంటనే మరమ్మతు చేసి నీటిని విడుదల చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద తెలిపారు.

# బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి కఠిన శిక్ష విధించండి

## - డీఎస్ఎస్ మహిళా కార్యకర్తల ప్రతిఘటన

బళ్లారి, మార్చి21, ప్రభాతవార్త;



ఏడీసీ మహమ్మద్జుబేరాకు వినతి పత్రం అందజేస్తున్న డీఎస్ఎస్ మహిళా పదాధికారులు

సిరుగుప్ప తాలూకాలో బీజేపీకి చెందిన యువ నాయకుడు 7 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన ఘటనను ఖండిస్తూ నగరంలో కర్ణాటక దళిత సంఘర్షసమితి మహిళా విభాగం కార్యకర్తలు ప్రతిఘటన చేపట్టారు. స్థానిక రాయల సర్కిల్లో ప్రతిఘటన జరిపిన ప్రదర్శనకారులు అత్యాచారం కేసులో నిందితుడి ముఖచిత్రం గల బ్యానర్కు చెప్పులతో కొట్టి నిరసన వ్యక్తం చేశారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేసిన వారు రాజకీయ ముసుగులో అమాయక బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన సిరుగుప్ప తాలూకా నడవి గ్రామానికి చెందిన బీజేపీ యువ నాయకుడు దేవునాయక్ను శిక్షించాలని ప్రతిఘటనలో పాల్గొన్న డీఎస్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం.శాంత, గౌరవాధ్యక్షులు డా.వై.గౌసియాబీలు డిమాండ్ చేశారు. అనంతరం వారు జిల్లాధికారి కార్యాలయానికి చేరుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాసిన వినతి పత్రాన్ని అదనపు జిల్లాధికారి మహమ్మద్జుబేర్కు అందజేసి నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు బాలిక కుటుంబానికి న్యాయం చేకూర్చాలని, ప్రభుత్వం నుంచి తగిన పరిహారాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.పి.కమలా, ఈరమ్మ, బి.ఎ.మల్లీశ్వరి, యశోదమ్మ, కె.మమత, బి.టి.భాగ్యమ్మ, ద్రాక్షాయణి, ఎం.చంద్రకళ, జె.కవిత, కుసుమ, రీట, ఉమాదేవి, సుజాత, మంజుల, ఎన్.గీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీ కొని మహిళకు వృద్ధునికి తీవ్ర గాయాలు

అగళి, మార్చి 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామనపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళ మరో వృద్ధునికి ద్విచక్ర వాహనం ఢీ కొని తీవ్ర రక్తగాయాలయ్యాయి. తలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. రామనపల్లి నుంచి ఒక ద్విచక్ర వాహనం, అగళి నుంచి ఒక ద్విచక్ర వాహనం వెళ్తుండగా డాబా సమీపంలో ప్రమాదం జరిగింది. హుటా హుటిన చికిత్స కోసం గాయపడిన వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అగళి మండలంలో నూతనంగా హైవే నిర్మాణం జరిగి హెచ్చరిక బోర్డులు లాంటివి లేకపోవడం, హైవేపై జాగ్రత్తలు ప్రజలు తీసుకోకపోవడం తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నాగేంద్రకు మళ్లీ మంత్రి ఛాన్స్....

## - ఉగాదినాడు మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం...

## - నాగేంద్ర అనచరగణంలో సంబరాలు

బళ్లారి, మార్చి21, ప్రభాతవార్త;



బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర

బళ్లారి రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్రకు మళ్లీ మంత్రి ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. అన్నీ కుదిరితే ఉగాది పండగనాడు మంత్రివర్గ విస్తరణ జరగనున్నట్లు, అదేరోజున ఎమ్మెల్యే నాగేంద్ర మళ్లీ మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని, ఆయన ఆప్తమిత్రుల ద్వారా తెలిసింది. బళ్లారి జిల్లాలో అత్యంత సరళస్వభావం కలిగిన ఎమ్మెల్యేగా క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని జిల్లాభివృద్ధికి తనదైన రీతిలో సేవలందించిన బి.నాగేంద్రకు తిరిగి రాష్ట్ర మంత్రివర్గంలో ఇచ్చే విషయమై ఢిల్లీలోని ఏఐసీసీ నేతలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికే సూచించినట్లు తెలిసింది. అన్నివర్గాల ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశలో కృషి చేయడం నాగేంద్ర నైజం. బళ్లారి గ్రామీణ క్షేత్రంలో తాగునీరు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు తనదైన శైలిలో నాగేంద్ర అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేసి ప్రజలకు అందూటులో ఉన్న ప్రజాప్రతినిధిగా ఉన్నారు. అభివృద్ధి విషయంలో అందరినీ పరిగణలోకి తీసుకుని ఆ మేరకు అభివృద్ధి పనులుచేస్తున్న ఎమ్మెల్యేనాగేంద్రపట్ల రూరల్క్షేత్రం ప్రజలు ప్రేమాభిమానా లు వ్యక్తం చేస్తున్నారు. బళ్లారి జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రజాభిమానం చూరగొన్న నాగేంద్ర వాల్మీకి అభివృద్ధి సంస్థ నిధుల దుర్వినియోగం కేసులో ఆరోపణలు రావడంతో తన మంత్రి పదవికి నాగేంద్ర రాజీనామా చేశారు. సదరు కేసులో సిట్ అధికారులు నాగేంద్ర పాత్ర లేదని తేల్చడంతో తిరిగి నాగేంద్రను మంత్రివర్గంలోకి తీసుకుంటామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డీసీఎం డి.కె.శివకుమార్లు పలుచోట్ల కార్యక్రమాల్లో ప్రకటించడం జరిగింది. అయితే గత కొన్ని నెలలుగా వివిధ రాజకీయ పరిణామాల నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ జరగలేదు. పార్టీ హైకమాండ్ నుంచి రాష్ట్ర నేతలకు సంకేతాలు అందడంతో తిరిగి నాగేంద్రను మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. జిల్లాఎమ్మెల్యేలు నారాభరత్రెడ్డి, బి.ఎం.నాగరాజు, జె.ఎన్.గణేష్, అన్నపూర్ణాతుకారామ్లతోనూ అత్యంత ఆప్తుడిగా మెలిగే నాగేంద్రను వారంతా తమ జిల్లాకు మంత్రిగా నాగేంద్రను నియమించాలని, ఇప్పటికే పలుమార్లు సీఎం సిద్ధరామయ్యతో సూచించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జిల్లా మంత్రిగా తిరిగి నాగేంద్ర అధికార బాధ్యతలు స్వీకరించే రోజు రానే వచ్చిందంటూ అభిమానులు సంబరాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఏప్రిల్ 10వ తేదీ వరకు ఎల్ఎల్సీకి నీరు వదలాలని సిరుగుప్పలో బీజేపీ ప్రతిఘటన

బళ్లారి, మార్చి21, ప్రభాతవార్త;



సిరుగుప్ప తాలూకా కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న బీజేపీ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే సోమలింగప్ప

సిరుగుప్ప తాలూకాలో వరి పండించే రైతాం గాన్ని ఆదుకునేం దుకు తక్షణమే ఆయకట్టు భూము లకు ఎల్ఎల్సీ కాలువకు ఏప్రిల్ 10వ తేదీ వరకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిరుగుప్ప తాలూకా బీజేపీ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.సోమలింగప్ప నేతృత్వంలో తాలూకా కార్యాలయం వద్ద ప్రతిఘటన చేపట్టారు. రబీ సాగులో రైతులకు తుంగభద్ర జలాశయం నుంచి కాలువలకు ఆశించిన స్థాయిలో నీటి సరఫరా జరగడంలేదని, దీనివల్ల ఆయకట్టులో రైతులు సాగుచేసిన 2 లక్షల ఎకరాల్లోని వరి పంట నీరు అందక ఎండిపోయే స్థితికి చేరుకున్నదని ఆరోపించారు. రైతులతో చర్చ జరపకుండా, సలహాలు సూచించకుండా, సంప్రదించకఉండా తుంగభద్ర ఐసీసీ సమావేశంలో ప్రజాప్రతినిధులు, టీబీ బోర్డు అధికారులు అనాలోచిత నిర్ణయాలు తీసుకున్నారని, ఇందువల్లే రైతుల పంటలకు సక్రమంగా నీరు అందలేదని, ఏప్రిల్ 10వ తేదీవరకు నీరు వదిలితేనే రైతులకు వరి పంట చేతికి అందుతుందని, లేనిపక్షంలో వారికి ఆత్మహత్యే శరణ్యమని తెలిపారు. సిరుగుప్ప ఏపీఎంసీ మార్కెట్లో జొన్న బస్తాల లోడ్లను వారాల కొద్దీ అన్లోడ్ చేయకుండా ఏపీఎంసీ ప్రాంగణంలో జొన్నల బస్తాలు వేయడంతో అవి పురుగుపట్టి పోతున్నాయని, ఏపీఎంసీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. అవైజ్ఞానికంగా రైతుల నుంచి జొన్నల కొనుగోలు జరుగుతుందని, కొనుగోలు చేసిన జొన్నలను స్టాక్ పాయింట్లకు తరలించడంలో అధికారులు జాప్యం చేస్తుండడంతో జొన్నలు పురుగుపట్టే ప్రమాదం ఉన్నదని, తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో తాలూకా బీజేపీ అధ్యక్షుడు కె.మల్లికార్జునస్వామి, సిరుగుప్ప నగర సభ సభ్యులు మహాదేవ, మేకలి వీరేష్, జెడ్పీ మాజీ సభ్యుడు రామనాయక్, బెళగల్ బసవ తదితర బీజేపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు ప్రతిఘటనలో పాల్గొన్నారు.

# వైసిపి మైనార్టీ నాయకులు ఒకసారి కళ్లు తెరిచి చూడండి

- వక్ఫ్బోర్డ్ బిల్లును ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యతిరేకించారు
- గత ఐదేళ్లలో ముస్లింలకు ఏం చేశారో సమాధానం చెప్పండి
- వైసిపి మైనార్టీ నాయకులకు టిడిపి మైనార్టీ నాయకులు కౌంటర్
- నారా హమారా అన్నదే మైనార్టీల నినాదమన్న నాయకులు




మాట్లాడుతున్న మైనార్టీ నేతలు

అనంతపురం అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త

మైనార్టీలకు కూటమి ప్రభుత్వం ఏమి చేయడం లేదంటూ వైసీపీ నాయకులు చేసిన విమర్శల మీద అనంతపురం జిల్లా తెలుగుదేశంపార్టీ మైనార్టీవిభాగం నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీసెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం బాషా, టిడిపి నగర ప్రధానకార్యదర్శి ముక్తియార్ మీడియా సమావేశం నిర్వహించారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్అహ్మద్ మాట్లాడుతూ.. 2019 నుంచి 24 వరకు మైనార్టీలకు ఏం చేశారో వైసిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. విదేశీవిద్య, దుల్హన్ పథకం, రంజాన్తోఫా వంటి ఎన్నో పథకాలను వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేశారన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన వచ్చిన వెంటనే.. మైనార్టీ పెద్దలను పిలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక కమిటీ వేశారన్నారు. ఎన్ఆర్సి, సిఐఐ వంటి మైనార్టీ వ్యతిరేక బిల్లులను ఆమోదించినప్పుడు వైసిపి నాయకులు ఎక్కడున్నారన్నారు. వైసిపి పార్లమెంటు సభ్యులు దానికి మద్దతు తెలిపిన విషయాన్ని కూడా ఎవరు మర్చిపోలేదన్నారు. ఈ 9నెలల కాలంలో రాష్ట్రంలో మైనార్టీల కోసం 5434 కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల చేశారన్నారు. 42కోట్ల రూపాయల మసీదులకు ఇచ్చారన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా మైనార్టీల పక్షపాతిగా ఉన్నారని స్పష్టం చేశారు. మైనార్టీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంగా చెప్పారన్నారు. గతంలో ట్రిపుల్ తలాక్, ఎన్ఆర్సి, సిఐఐ వంటి బిల్లులకు ఎవరు మద్దతు ఇచ్చారో ఒకసారి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికే కమిటీవేసి ఢిల్లీకిపంపారన్నారు. ఇవన్నీ తెలియకుండా వైసిపినాయకులు అజ్ఞానంతోమాట్లాడుతున్నారన్నారు. కరోనా సమయంలో మంత్రినారాయణస్వామి మైనారిటీల వల్లనే కరోనా వచ్చిందంటూ వ్యాఖ్యలు చేస్తే జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. కనీసం పార్టీ నుంచి సస్పెండ్చేశారా అంటూ నిలదీశారు. వైసీపీ నాయకులకు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి, అర్హత రెండూ లేవన్నారు. ఇప్పటికే జగన్ పని అయిపోయిందని, రాష్ట్రంలో తల్లి కాంగ్రెస్ అయినా బతుకుతుందేమో కానీ, పిల్ల కాంగ్రెస్ బతికే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. అధికార ప్రతినిధి జేఎం.బాషా, నగర ప్రధానకార్యదర్శి ముక్తియార్లు మాట్లాడుతూ.. జగన్ రెడ్డి నవరత్నాల పేరుతో మైనార్టీలను మోసం చేసింది నిజం కాదా అంటూ నిలదీశారు. దుల్హన్ పథకం, సబ్సిడీ రుణాలు వంటివి మీ హయాంలో ఎన్ని ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. హాజ్ యాత్రకు రాష్ట్రంలో నాలుగు చోట్లనుంచి వెళ్లేందుకు అవకాశంకల్పించిన నాయకుడు చంద్రబాబు అన్నారు. వైసిపి హాయంలో ముస్లిం మైనార్టీ మహిళలపై ఎన్నిదాడులు జరిగాయో ఒకసారి చెప్పాలన్నారు. అందుకే గత ఎన్నికల్లో ముస్లింమైనార్టీలు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారన్నారు. 26జిల్లాల్లో పార్టీకమిటీలు నియమిస్తే ఒకరైన కీలక పదవిలో మైనార్టీలు ఉన్నారా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినతర్వాత ఇమామ్లకు, మోజీన్లకు వేతనాలు ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు కూడా అందించారన్నారు. అందుకే మైనార్టీల నినాదం నారా హమారా అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రఫీ, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలలో ప్రవేశానికి నేటి నుంచి ఆన్లైన్ దరఖాస్తులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఎపిసి శ్రీమతి శైలజ జిల్లాలోని 32 కేజీబీవీలలో ప్రవేశాల కోసం సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ డైరెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సమగ్ర శిక్ష ఏపిసి శ్రీమతి శైలజ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్(బడిమానేసిన) పేద ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయని సూచించారు. ఇతర సందేహాలకు 70751 59996, 70750 39990 నెంబర్లకు ఫోన్లో సంప్రదించాలని ఏపీసి తెలిపారు.

06ATP27_06ATP27.qxd 21-03-2025 PM 10:39 Page 1



## సమగ్ర విచారణ జరిపి బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఏసీ పర్యవేక్షణలో జరిగిన హుండీ లెక్కింపుపై అనుమానాలున్నాయి -ఇన్‌స్పెక్టర్ కాకుండా ఏసీ పాల్గొన్న రోజే ఘటన జరుగడం విస్మయం కలిగిస్తోంది -విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 18న జరిగిన హుండీ లెక్కింపు రోజు హుండీలోని నిలువు దోపిడి బంగారం మూట మాయం చేయడానికి జరిగిన యత్నంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్, గ్రామీణ అధ్యక్షులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి తదితరులు మాట్లాడారు. పెన్నహోబిళం ఆలయంలో ఎప్పుడు హుండీ లెక్కింపు జరిగినా దేవాదాయశాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో జరుగడం ఆనవాయితీగా వస్తోందని అయితే 18న జరిగిన హుండీ లెక్కింపు రోజు స్వయంగా ఆశాఖ జిల్లా సహాయ కమీషనర్ ఆదిశేషునాయుడు పాల్గొనగా ఆరోజే బంగారు మూట మాయం చేసే యత్నం జరుగడం విస్మయానికి గురి చేస్తోందన్నారు. సీసీ కెమెరాల నిఘాలో జిల్లా ఏసీ పర్యవేక్షణలో దాదాపు 5 లక్షల రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు కాజేయాలని ప్రయత్నించడంపై ఎన్నో అనుమానాలున్నాయన్నారు. ఈ వ్యవహారం పథకం ప్రకారమే జరిగినట్లు తెలుస్తోందని సమగ్ర విచారణ జరిపించి కేవలం అవుట్ సోర్సింగ్ ఉద్యోగిపైనే కాకుండా ఇందులో భాగస్వాములైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్నహోబిళంలో ఏ చిన్న ఘటన జరిగినా వెంటనే స్పందించి ఆగమేఘాలపై అక్కడికి చేరుకొని విచారణ పేరుతో హంగామా చేసే ఆర్జేసీ ఇంత పెద్ద ఘటన జరిగినా ఎందుకు ఆలయానికి రాలేదని ఆయనకు ఇదంతా కనబడటంలేదేమోనని ఎద్దేవా చేశారు. హుండీ లెక్కింపు జిల్లా ఏసీ పర్యవేక్షణలో జరిగింది కనుక నిలువు దోపిడి బంగారం మాయం చేసే యత్నంలో ఆయనే ప్రథమ అనుమానితుడని ఆయన్ను కాకుండా ఇతర అధికారులతో ఘటనపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ విభాగ ం రాష్ట్ర సహాయ కార్యదరి ్శ ఎం.బసవరాజు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కురుబ గోవిందు, సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, వేమన , రాకెట్ల నాగరాజు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 27న జరుట్ల రామలింగేశ్వరస్వామి హుండీల లెక్కింపు

**-ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య**

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం గ్రామంలోని ప్రసిద్ధ జరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 27వ తేదీన గురువారం ఉదయం 11 గంటలకు స్వామివారికి భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు, గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో జరిగే హుండీల లెక్కింపులో పాల్గొనదలచినవారు పంచె, పైపంచె ధరించాల్సి ఉంటుందని ఈవో వివరించారు.

## అంగన్‌వాడీ ఆయాలు సమావేశానికి అగచాట్లు

అగళి, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలో దాదాపు 50-60 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆ కేంద్రాల్లో చిన్నారులకు విద్యా బుద్ధులతోపాటు, ఆటపాటలు నేర్పుతారు. అంగన్‌వాడీ ఆయాలు, అంగన్‌వాడీ టీచర్లు ప్రతి నెల 15 రోజులకోసారి మండలంలోని ఆయాల కోసం సమావేశాలు నిర్వహిస్తారు. వారికి ప్రత్యేకంగా సదరు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఒక కమ్యూనిటీ భవనం లేకపోవడంతో దేవాలయాల వద్ద, చెట్లకింద, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ అంగన్‌వాడీ వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచి ఇదే తంతు జరుగుతోంది. ఈ సమావేశాల్లో అంగన్వాడీ చిన్నారులకు, కిషోర బాలికలకు, బాలింతలకు, గర్భిణీలకు ఏ విధమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తుంది. అది ఎలా పంపిణీ చేయాలి, కోడిగుడ్లకు ఏవారం ఏ రంగులో ఉన్న కోడిగుడ్లను ఇవ్వాలి అన్న విషయాలతోపాటు విద్యార్థులకు విద్యా బుద్ధులు ఆటపాటల కోసం ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహిస్తారు. కానీ ఆ సమావేశాలను దేవాలయాల్లో చెట్లకింద నిర్వహించడం ఎంత వరకు సమంజసం, అందుకే సంబంధిత ఉన్నతాధికారులు, క లెక్టర్ చొరవ తీసుకుని అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## సరస్వతి మాత ఆశీర్వాదాలు చిన్నారులపై ఉండాలి- ప్రధానోపాధ్యాయులు

అగళి, మార్చి 21 ప్రభాతవార్త



సరస్వతి పూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు చిన్నారులు

మండల కేంద్రమైన అగళిలో వవిజ్ఞాన భారతి పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సరస్వతి మాత ఆశీస్సులు చిన్నారులపై మెండుగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు శివకుమార్ అన్నారు. శారద మాత చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఏడాది పాటు చిన్నారులు కష్టపడి చదివారని, పరీక్షల్లో మంచి మార్కులు పొందాలని ఆ సరస్వతి మాత దీవెనలు విద్యార్థులపై ఉండాలని ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని అర్చకులు నాగరాజు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## ఇంగ్లీష్ పరీక్షకు 28 మంది విద్యార్థులు గైర్హాజరు

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరిగిన థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పరీక్షకు 28 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ పరీక్షకు 5 పరీక్షా కేంద్రాల్లో 1,074 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28 మంది గైర్హాజరుకాగా 1,046 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65072) 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 241 మంది విద్యార్థులకుగాను 5 మంది గైర్హాజరుకాగా 236 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 179 మంది విద్యార్థులకుగాను 8 మంది గైర్హాజరుకాగా 171 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 178 మంది విద్యార్థులకుగాను ఒకరు గైర్హాజరుకాగా 177 మంది హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 226 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 219 మంది హాజరయ్యారని ఆయన వివరించారు.

## వైయస్.రాజశేఖర్ రెడ్డి పేరును తొలగించడం దుర్మార్గకరమైన చర్య- ఎంపీపీ ఈరన్న

అమరాపురం మార్చి 21 ప్రభాతవార్త



ఎంపీపీ ఈరన్న

రాష్ట్రంలో విశాఖపట్టణం అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంకు ఉన్న వైయస్సార్ పేరును టిడిపి కూటమి ప్రభుత్వం తొలగించడం సరైన పద్దతి కాదని అమరాపురం ఎంపీపీ ఈరన్న విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ఎంతో కృషిచేశారన్నారు. రాష్ట్రంలో అలాంటి మహనీయుని పేరును గాని, విగ్రహాలను గాని, తొలగించినంత మాత్రాన ఆయన పేరును ప్రజల మనసులో ఎన్నటికీ తొలగించలేరన్నారు.ప్రజల మనసులో శాశ్వతంగా నిలిచిపోయిన డా.వై.యస్.ఆర్. పేరుని దూరం చేయలేరన్నారు.కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు ఏమాత్రం సహించరని వైయస్ఆర్ పేరుని తక్షణం ప్రభుత్వం స్టేడియానికి మళ్లీ వైయస్సార్ పేరు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ భూములను పరిరక్షించుకుందాం తహసిల్దార్ లక్ష్మీనరసింహ



మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

అమరాపురం మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ భూములను పరిరక్షణ చేసుకుందామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమరాపురం తహసీల్దార్ లక్ష్మీనరసింహ అధ్యక్షతన శుక్రవారం ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం నందు ఎస్సై ఇషాక్ భాషా ఇరిగేషన్ అధికారి భార్గవ్ ,ఈవో ఆర్ డి నాగమమున్ని, ఆర్ఐ విన్సెంట్ పాల్, పి ఆర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇరిగేషన్ దేవదాయ శాఖ,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి,అటవీశాఖ, మరియు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను పరిరక్షణ చేసుకోవడానికి ఆయా శాఖల అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు కన్యాక్రాంతం కాకుండా ముఖ్యంగా ఇతరులు కబ్జా చేయడానికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఆయా శాఖల భూములపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయి జాయింట్ యాక్షన్ కమిటీలో తహసిల్దార్, ఎంపీడీవో, ఎస్సై ఇరిగేషన్ ,ఫారెస్ట్, దేవాదాయ శాఖ,ఆర్ అండ్ బి తదితర శాఖల సమన్వయంతో ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు నాగార్జున మంజునాథ్ సర్వేష్, వీఆర్వోలు లక్ష్మీదేవి, మహేంద్ర, అమ్మజక్క తదితరులు పాల్గొన్నారు

## పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడండి

బత్తలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



పరీక్షా కేంద్రం వంద సిబ్బందికి సూచనలు చేస్తున్న సిఐ ప్రభాకర్

పదవ తరగతి పరీక్ష కేంద్రాల సమీపంలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా సిబ్బంది పర్యవేక్షించాలని ధర్మవరం రూరల్ సిఐ ప్రభాకర్ పోలీసులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు ముగిసే వరకు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సమీపంలో జిరాక్స్ సెంటర్లు,టీ సెంటర్లను మూసివేయాలన్నారు. సెంటర్ల వద్ద ఎవరైనా విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి అందరూ సహకరించాలని కోరారు.పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేనిదే ఎవరిని అనుమతించబోమన్నారు. టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులకు ఆటంకాలు కలిగించకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మందకృష్ణ మాదిగ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైంది

బత్తలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



బత్తలపల్లి కూడలిలో సంబరాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం పాటు సాగించిన పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని పలువురు ఎ వ మ్మా ర్పీ ఎ స్ నాయకులు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ నాయకులు కేసగాళ్ల వెంకటేష్, ధర్మవరం డివిజన్ ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే లక్ష్మన్న తదితరులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సి వర్గీకరణ సాదిచడం హర్షనీయమన్నారు.గ త30ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉషా మెహర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఎస్సి వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల బత్తలపల్లి కూడలిలో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. అక్కడనుండి బత్తలపల్లి ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీల మైనార్టీలు వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం తామంతా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బత్తలపల్లి ఎంఆర్పీఎస్ నాయకులు సాకే లక్ష్మన్న,రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య,ఎస్సి జన సంఘం ఇంచార్జ్ మాల్యవంతం రామ్ ప్రసాద్,ధర్మవరం బిఎస్పి ఇంచార్జి సాకే వినయ్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్,బేడా బుడగ జంగం బాల కుళ్లాయప్ప,ఎమ్మార్పీఎస్ నాయకులు గంటాపురం నారాయణస్వామి ,బావప్ప, సంచులు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

అగళి మార్చ్ 21 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి జడ్పిటిసి ఉమేష్ ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు దీనికి అర్హత 18 నుండి 50 సంవత్సరాలు ఉండాలన్నారు శిక్షణలో చేరు వారు ఆధార్ రేషన్ కార్డులతో పాటు కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు ఈనెల 22వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు ఈ పేర్ల నమోదు సచివాలయాల్లో చేసుకోవాలన్నారు.

## పాలకుల నిర్లక్ష్యం...! వార్డు ప్రజల దౌర్భాగ్యం...!

**ధర్మవరం 26వ వార్డుప్రజల సమస్యలపై ఆగ్రహం తెలిపిన సీపీఎం నాయకులు.**

ధర్మవరం, మార్చి 21(ప్రభాతవార్త)



తాగునీటి బోరును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ధర్మవరం పట్టణంలోని 26వ మహాత్మాగాంధీ కాలనీలో శుక్రవారం సీపీఎం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు ఆరాతీశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిదిలో 25 సంవత్సరాలు క్రితం ఏర్పడిన ఈ వార్డులో ఇప్పటికి ప్రజలకు కనీస మౌళిక సదు పాయాలుకల్పించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటివరకు అదికారంలో ఉన్న ఏ ప్రభుత్వంకానీ అదికారులు కానీ ఈ వార్డు సమస్యలపై దృష్టిసారిం చలేదన్నారు.ఇక్కడ ప్రధాన సమస్యలు తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీలు, సీసీరోడ్లు, వంటివి కల్పించి ప్రజలకు ఇబ్బందిలేకుండా చూడాలని మున్సిపాలిటీ అధికారులను పలు మార్లు విన్నవించామని స్థానికులు తెలియజేశారన్నారు. అధికార పార్టీ నాయకులు ప్రజల సమస్యల పై కనీసం ఆలోచించలేదన్నారు. ఎన్నికలముందు ఇచ్చినహామీలను నెరవేర్చాలని డిమాండ్చేశారు. తాగునీరు పదిరోజులకు ఒకసారి వస్తోందని, వేసవి కాలంలో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఉన్న బోరు మరమత్తులకు గురైందని ఆ బోరును వెంటనే మరమత్తులు చేయించి తాగునీరు అందేలా చూడాలని డిమాండిచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్లు అయూబ్ఖాన్, ఎల్ ఆదినారాయణసీపీఎం పట్టణ కార్యదర్శి మారుతి, నాయకులు హైదర్వలీ ఖాదర్బాషా పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించండి

**ఎంపీడీవో దగ్గర ఆవేదన**

తాడిమర్రి మార్చి 21 (ప్రభాతవార్త)



పంచాయతీ కార్యదర్శుల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న ఎంపీడీవో వెంకట రంగారావు

మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే 30, రకాల పనుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారని ఆ పనులకే సమయం చాలక సతమతమవుతున్నామని దానికి తోడు సచివాలయ సిబ్బందితో కలిపి మరో 20 రకాల సర్వేలు చేసే బాధ్యత మాపై పెట్టారని దీనివల్ల తమకు పని ఒత్తిడి పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఎంపీడీవో వెంకటరంగారావునుకలిసి తమసమస్యలను వినతిపత్రంద్వారా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీరాజ్ పనులను చేపట్టడానికే సమయం చాలడం లేదని దానికి తోడు మరో బాధ్యత తమకు అప్పచెప్పడంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన అదనపు బాధ్యతలను తప్పించి పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు రిజ్వానా బేగం, నారాయణస్వామి, పరమేష్, ధనలక్ష్మి, వెంకట్ రెడ్డి, హరీష్ , శరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య దేవనాష్ జన్మదిన వేడుకలు

పెనుకొండ మార్చి 21 ప్రభాతవార్త



విద్యార్థులతో కలిసి దేవనాష్ జన్మదిన వేడుకలు జరుపు కొంటున్న తెదేపా నాయకులు

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనవడు, మంత్రి లోకేశ్ తనయుడు, చెస్ చదరంగంలో ప్రపంచ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీత నారా దేవాన్ష్ బాబు జన్మదిన వేడుకలను పట్టణంలోని ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థుల మధ్య శుక్రవారం జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, విద్యార్థులకు స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు,శ్రీరాములు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,త్రివేంద్ర,ప్రసాద్,మాధవనాయుడు, ద్వాక్రా రామాంజనేయులు సుబ్రహ్మణ్యం, చంద్రకాంతమ్మ నారాయణనాయక్, చెన్నరాయుడు, గోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

రామగిరి, మార్చి 21 ప్రభాతవార్త



అంగన్‌వాడీలకు శిక్షణ ఇస్తున్న సూపర్‌వైజర్

తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్లు పూర్తిగా అవగాహన కల్గివుండి తల్లులలో పూర్తి చైతన్యం తీసుకురావాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాభవాని పేర్కొన్నారు. మండలంలోని కుంటిమద్దిగ్రామంలో అంగన్‌వాడీలకు పోషన్‌బి పడాయిబిపై రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో ఆమె మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు లోపపోషణ, తీవ్ర లోప పోషణ ఉంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అదే విధంగా పరిసరాల పరిశుభ్రత శారీరక పరిశుభ్రతపై కూడా వారికి అవగాహన కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో పేరూరు సెక్టార్ సూపర్‌వైజర్ అరుణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణకు మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు

లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త



టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటైన దృశ్యం

లేపాక్షి మండలంలో ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో కమిటీ అధ్యక్షులుగా తహశీల్దార్, ఎంపిడిఓ, ఎస్ఐ, ఫారెస్ట్ ఆఫీసర్, ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి ఎఇలు, ఎండోమెంట్ అధికారులు సభ్యులుగా వుంటారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

**పలు రైలు దారి మళ్లించిన అధికారులు**

**హుటావహూటిన మరమ్మతులు చేసిన రైల్వే అధికారులు**

పెనుకొండ మార్చి 21 ప్రభాతవార్త



పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

మండల పరిధిలోని గుట్టూరు గ్రామ సమీపాన మక్కాజి పల్లి రైల్వే స్టేషన్ లోశుక్రవారం నాడు గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. బెంగళూరు నుండి గుంతకల్లు వెళ్తున్న గూడ్స్ రైలు మక్కాజి పల్లి రైల్వే స్టేషన్లో రెండు వ్యాగన్లు పట్టాలు తప్పాయి. రైల్వే స్టేషన్లో రైలు చిన్న వేగంతో ప్రయాణిస్తుండటంతో పెద్ద ప్రమాదం జరగలేదు రైల్వే ట్రాక్ దెబ్బ తినకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో కొద్దిసేపు పలు రైలును దారి మళ్లించి పెనుగొండ నుండి ప్రశాంతి రైల్వే స్టేషన్ మీదుగా నడిపారు. ప్రమాదం జరిగిన వెంటనే హుటావహూటిన రైల్వే అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని పట్టాలు తప్పిన వేగంలను తిరిగి పట్టాలపై ఎక్కించేందుకు చర్యలు చేపట్టారు కొద్ది సమయంలోనే వ్యాగన్లను యథా స్థితికి తీసుకువచ్చారు. తదనంతరం రైళ్లను యథాస్థితిలో నడిపారు. ప్రమాదంపై రైల్వే ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు.



వ్యాగిన్లను పట్టాల పైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న రైల్వే అధికారులు

## ఎస్‌సి వర్గీకరణ పట్ల ఎంఆర్‌పిఎస్ సంబరాలు

గుత్తి, మార్చి 21 ప్రభాతవార్త



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

ఎస్‌సి వర్గీకరణకై నిరంతర పోరాటం చేసిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, సహకరించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందుకు సహకరించిన ప్రధాని నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈరన్న, నాగేంద్ర, వీరాంజనేయులు, లక్ష్మినారాయణ, చలపతి, ఓబులేసు, సుధాకర్, సూరి, రామాంజనేయులు, రాముడు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. జిల్లా నాయకురాలు సునీత, టిడిపి నాయకులు చౌదరి, శీన, న్యాయవాది సోము, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## బాచుపల్లిలో ప్రత్యేక వైద్యశిబిరం

గుత్తి, మార్చి 21 ప్రభాతవార్త



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని బాచుపల్లి గ్రామంలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్న నేపధ్యంలో శుక్రవారం బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఓబులు, ఎంపిడిఓ ప్రభాకర్, ఇఓఆర్‌డి శివాజీరెడ్డిలు గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ప్రజలు అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశించకుండా ప్రభుత్వ వైద్యశాలకు రావాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అన్ని వైద్యసేవలు అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామచంద్రనాయక్, సూపర్‌వైజర్ రాఘవరెడ్డి, సిబ్బంది రామకృష్ణ, కళావతి, సునీత, లక్ష్మీ, ప్రసన్న, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## అకారణంగా 52 మంది ఆనిమేటర్లను తొలగించడం అన్యాయం

**-వెలుగు ఏపిఎంను ప్రశ్నించిన సిపిఐ మండల కన్వీనర్ సుధాకర్**

గోరంట్ల, మార్చి 21 ప్రభాతవార్త



ఏపిఎంతో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు అక్రమంగా ఆనిమేటర్ల తొలగింపు చేపడుతున్నారని అలాంటి వాటిని ఖండిస్తున్నామని సిపిఐ గోరంట్ల మండల కన్వీనర్ సుధాకర్ పేర్కొన్నారు. మండల కన్వీనర్ సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం కృష్ణవేణిని కలిసి ఆనిమేటర్ల తొలగింపుపై ప్రశ్నించారు. ఈ సంఘటనపై ఆమె స్పందిస్తూ మేము ఎవరిని అక్రమంగా తొలగించలేదని రాబోవు రోజుల్లో తొలగించబోమని ఎలాంటి రాజకీయ వత్తిళ్లు లేవని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా వెలుగు కార్యాలయంలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వారితో పాటు మండల వ్యాప్తం గా 52 మందిని తొలగించడం జరిగిందన్నారు. బాధిత ఆనిమేటర్ల పక్షాన ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరిగిన ఇంగ్లీష్ పరీక్ష.

**మొత్తం111 మంది విద్యార్థులు పరీక్షకి గైర్హాజరు**

కొత్తచెరువు మార్చి 19 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా జరిగిన ఇంగ్లీష్ పరీక్ష జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఇఓ జి కృష్ణప్ప తెలిపారు సత్య సాయి జిల్లాలో104 పరీక్ష కేంద్రాల్లో రెగ్యులర్ మరియు ప్రైవేట్ విద్యార్థులు 21396 మంది విద్యార్థులు గాను21285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు మొత్తం 111 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకు గైరహాజరయ్యారు పరీక్ష హాజర నమోదు శాతం 99.48నమోదు కావడం జరిగింది అలాగే జిల్లాలో ఓపెన్ స్కూల్ ఇంగ్లీష్ /ఉర్దూ పరీక్ష ప్రశాంతంగా జరిగింది ఓపెన్ స్కూల్ పరీక్ష జిల్లాలో 11 సెంటర్లో మొత్తం విద్యార్థులు518 గాను424 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు 94 మంది విద్యార్థులు గైరహాజరయ్యారు హాజరు నమోదు శాతం 81.85నమోదు అయింది నీ ఏసి లాజర్ తెలపారు.

# కేజీబీవీలో ప్రవేశాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

బత్తలపల్లి,మార్చి 21 ప్రభాతవార్త


కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం

మండలంలోని సంజీవపురం వద్దనున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 202526 విద్యా సంవత్స రానికి 6,11 తరగతులల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ నుంచి కేజీబీవీలో ప్రవేశాల కోసం బాలికల నుంచి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆన్లైన్లోనే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 22 నుంచి ఏప్రిల్ 11వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. అనాథలు,బడి బయట పిల్లలు,డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింప బడతాయన్నారు ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మేసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో పరిశీలించుకోవచ్చునని ప్రిన్సిపాల్ గుల్జార్ బేగం పేర్కొన్నారు.

# పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురి కాకుండా విద్యనభ్యసించాలి

## రీజనల్ లెవెల్ క్విజ్ పోటీలు

బత్తలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి

విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురి కాకుండా విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరాలని ఆంటీకి ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్ మురళి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్డిటి ఫీల్డ్ కార్యాలయంలో రీజినల్ లెవెల్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆర్డిటి ఆర్డి ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ పోటీలలో ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, మామిళ్ళపల్లి, కొత్తచెరువు ఏరియాలకు సంబంధించిన మూడవ తరగతి నుండి ఐదవ తరగతి చదువుతున్న 10 టీముల లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థాయి, క్లస్టర్ స్థాయి, ఏరియా స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులు ఈ రీజినల్ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డిటి ఎడ్యుకేషనల్ డైరెక్టర్ మోహన్ మురళి మాట్లాడుతూ విద్యార్థులు కాలానుగుణంగా పోటీ పరీక్షలకు తట్టుకునే సామర్థం కలిగి ఉండాలన్నారు. కోటి ప్రపంచంలో ఒత్తిడికి గురి కాకుండా, నాణ్యమైన విద్యను అభ్యసించి, ఆశించిన ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రీజనల్ లెవెల్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచిన ముదిగుబ్బ, రెండవ స్థానం ధర్మవరం, మూడవ స్థానం బత్తలపల్లి ఏరియా విద్యార్థులు నిలవగా వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్ నాగభూషణ, వెంకటేశులు, ఏటీఎల్ రుక్మాంగద, ఎస్టిఎల్లు, ఆర్ఈలు, సిఓలు, సిబిటిఎస్ లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు పొందిన విద్యార్థులతో ఆర్డి ప్రమీల, తదితరులు

# ఎలుగుబంటి దాడిలో ఇద్దరికి గాయాలు

అమరాపురం మార్చి 21 ప్రభాతవార్త


ఎలుగుబంటి దృశ్యం


గాయాల పాలైన వ్యక్తి

మండల పరిధిలో కే.శివరం గ్రామపంచాయతీలోని శివరం మరియు శివరం గొల్లహట్టి గ్రామాల పరిధిలో పొలం వద్ద పనులు చేసుకుంటున్న మహంతేష్ మరియు తిమ్మక్కల పైన శుక్రవారం మధ్యాహ్నం ఎలుగుబంటి దాడి చేసి గాయపరిచినట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. గొల్లహట్టిసమీపంలోకి ఇక్కడి నుంచి వచ్చిన ఎలుగుబంటి పొలంలో పనులు చేస్తున్న తిమ్మక్కపైన దాడి చేయగా చూసిన ప్రజలు కేకలు వేయడంతోశివరం గ్రామం వైపు వచ్చి తోటలో పనిచేస్తున్నమహంతేష్ పైన దాడి చేసింది. గొర్రె కాపర్లు కేకలు వేయడంతో శివరం చెరువు సమీపంలోని పొదల్లో దాక్కొనట్లు ప్రజలు తెలిపారు. స్థానిక వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచ్ చిత్తన్న లు అటవీ శాఖ మరియు పోలీస్ అధికారులకు సమాచారం అందించడంతో తక్షణం రంగంలోకి దిగిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్,కానిస్టేబుల్ శ్రీనాథ్, ఫారెస్ట్ అధికారి కుల్లాయప్ప తదితరులు ఎలుగుబంటి ఆచూకీ తెలుసుకోవడానికి కృషి చేస్తున్నట్లు సమాచారం. గాయాల పాలైన ఇరువురిని వైద్య సేవల కోసం ఆసుపత్రులకు తరలించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.

# చిన్నారుల పెరుగుదల పై దృష్టి సారించాలి

బత్తలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులలో పెరుగుదల సమస్యలు రాకుండా దృష్టి సారించాలని సిడిపిఓ సరస్వతి వర్కర్లకు సూచించారు. శుక్రవారం పోషణ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు జరిగిన కార్యక్రమంలో చిన్నారుల పెరుగుదల, శ్యాం, మ్యామ్, నవ చేతన, కేంద్రాలలో 1000 రోజులు ఏ విధంగా సంరక్షించాలి అనే విషయాలపై వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ సునంద, సూపర్వైజర్లు దేవమని, లలితమ్మలతోపాటు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**అగళి, మార్చి 21 ప్రభాతవార్త :** ఈ నెల 22 నుంచి కెజిబివి పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్ఓ నాగరత్న తెలిపారు. 2025-26 సంవత్సరానికిగాను 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎస్ఓ తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తులు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు. అనాధలు, బడిబయటి పిల్లలు, డ్రాపౌట్, బడిమానేసిన వారు, పేద ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిగణించబడుతాయని తెలిపారు. అప్లికేషన్లు కేవలం ఆన్లైన్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ అవకాశాన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పదు

- డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ పాల్ రవికుమార్
- ప్రభుత్వాసుపత్రి తనిఖీ, అప్గ్రేడేషనపై వైద్యులతో చర్చలు

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త


వైద్యులకు సూచనలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) డాక్టర్ పాల్ రవికుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు చికిత్స అందించడంలో కొందరు వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని రోగులు, బంధువులు ఇదేమని ప్రశ్నిస్తే వారిని దూషిస్తున్నారని పిర్యాదులు అనేకం వస్తున్నాయని మరోమారు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం రాత్రి రంగారెడ్డి అనే వ్యక్తి తన తండ్రికి వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకొస్తే డ్యూటీ డాక్టర్ సరిగ్గా స్పందించలేదని ఆయన తనకు ఫోన్చేసి పిర్యాదు చేశారని బాధ్యతగా విధులు నిర్వహించాలని సదరు డ్యూటీ డాక్టర్ భరత్ కుమార్ను హెచ్చరించారు. అనంతరం ఆసుపత్రి అప్గ్రేడేషన్ చేస్తున్న క్రమంలో చేపట్టాల్సిన చేర్పులు, మార్పులు, సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ఆయన వైద్యులు, సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి సిబ్బంది ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్

# మస్జీదులను శుభ్రపర్చుకోవడానికి పయ్యావుల సోదరుల విరాళం

-ఒక్కో మస్జీదుకు రూ.15వేలు చొప్పున రూ.1.05 లక్షలు పంపిణీ

-నేడు అన్ని మస్జీదుల్లో పయ్యవుల సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అన్ని మస్జీద్లను శుభ్రపర్చుకోవడానికిగాను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు మస్జీదుకు 15వేల రూపాయల చొప్పున 1,05,000 రూపాయలు విరాళంగా అందజేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు శుక్రవారం ఆయా మస్జీద్ల ముతవల్లీలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ముతవల్లీలు పయ్యావుల సోదరుల కోసం మస్జీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. రంజాన్ మాసంలో మస్జీదులను శుభ్రపర్చుకోవడానికి ప్రతి ఏడాది విరాళం అందించడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. ఆ అల్లాహ్ కృప ఎల్లపుడూ పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు వారి కుటుంబంపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు. కాగా శనివారం సాయంత్రం పట్టణంలోని అన్ని మస్జీదుల్లోనూ పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరుగుతుందని తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు తెలిపారు.

# రికార్డుల డిజిటలీకరణ పకడ్బందీ జరుగాలి

-స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి


ఉరవకొండలో తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషాతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

కార్యాలయంలోని ప్రతి రికార్డు డిజిటలీకరణ పకడ్బందీగా జరుగాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం మధ్యాన్నం ఆయన మండల తహశీల్దార్ కార్యాలయంను సందర్శించి రికార్డుల గది, అందులోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్డీసీ జి.రామకృష్ణారెడ్డి తహశీల్దార్ ఎస్.మహబూబ్బాషాతో సమావేశమై రికార్డు డిజిటలీకరణ తదితర అంశాలపై చర్చించారు. రికార్డు గదిను ఆధునికీకరించడంతోపాటు ప్రతి రికార్డును స్కాన్చేసి డిజిటల్ చేయాలని ఇందులో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పవన్కుమార్ సిబ్బంది ఉన్నారు.

# 6వ తరగతి, 11వ తరగతి సీట్ల భర్తీకు ఆన్లైన్ దరఖాస్తుల ఆహ్వానం

-ఉరవకొండ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త


ఉరవకొండ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి

ఉరవకొండలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో (కేజీబీవీ)6వ తరగతి, 11వ తరగతి (ఇంటర్) ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ విలేఖరులతో మాట్లాడారు. 2025-26 విద్యా సంవత్సరానికిగాను విద్యాలయంలో 6వ తరగతిలో 40 సీట్లు, 11వ తరగతిలో ఎంపీహెచ్డబ్ల్యూ (ఎఫ్) కోర్సులో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఈనెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీలోగా ఆన్లైన్ వెబ్సైట్ ఎపికెజిబివి.ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనాథలు, బడిబయటి పిల్లలు, బడి మానేసినవారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి వివరించారు.

# ప్రభుత్వ భూములను రక్షిద్దాం తహసిల్దార్

అగళి, మార్చి 21 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

అగళి తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు సుబ్బారావు అధ్యక్షతన మండల స్థాయి ఉద్యోగుల ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ..ప్రభుత్వ భూములు రక్షణ కోసం ప్రభుత్వం ప్రతి మండలానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసిందని మనం ప్రభుత్వ భూములను రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖరరావు సీనియర్ సహాయకులు గుర్రన్న, జమేదార్ సూర్యప్రకాష్, సర్వేయర్లు మారుతి, జీవన్, రంగరాజు, కార్తీక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభిజిత్, వీఆర్వోలు దొడ్డేగౌడ సూర్యప్రకాష్, నరసింహమూర్తి, చంద్రమౌళి, లావణ్యకుమారి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పోస్టల్ సిబ్బందికి పార్సిల్ అందజేత

బత్తలపల్లి, మార్చి 21 ప్రభాతవార్త


పార్సిల్లు స్వాధీనం చేసుకున్న పోస్టల్ సిబ్బంది

బస్సులో నుండి పడిపోయిన పార్సెల్ ను పోస్టల్ సిబ్బందికి అందజేసిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గురువారం బత్తలపల్లి నుండి కదిరి వైపు వెళ్తున్న బస్సులో నుండి పోస్టల్ డిపార్ట్మెంట్ కు చెందిన పార్సల్ జాతీయ రహదారిపై పడిపోయింది. ఆర్టీసీ బస్సు నుండి రూ,17వేల విలువ కలిగిన పార్సిల్ గాలికి ఎగిరిపోయి రోడ్డు పక్కన పడింది. హైవేలో పనులు చేస్తున్న ఎస్డి ఇన్ఫ్రా సిబ్బంది గమనించి పార్సిల్ పై ఉన్న నెంబర్లకు సంప్రదించగా శుక్రవారం ధర్మవరం పోస్టల్ సిబ్బంది బత్తలపల్లికి వచ్చి పార్సెల్ ని స్వాధీనం చేసుకున్నారు.పార్సిల్ ను నిజాయితీగా అప్పజెప్పిన సిబ్బందిని పోస్టల్ సిబ్బంది ప్రశంసించారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చేసిన టిడిపి నాయకులు

కంబదూరు, మార్చి 21, ప్రభాతవార్త


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్,పాత పోస్టాఫీసు ,ఆర్టీసీ బస్టాండ్, చెక్ పోస్ట్ కూడలి లో టిడిపి నాయకులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు శుక్రవారం చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ ,దండా వెంకటేషులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, రవి, ముత్యాలు, మల్లికార్జున , యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడండి

- సత్యసాయి సేవా సంస్థల మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనుంజయ, రాష్ట్రపతి అవార్డు గ్రహిత జీవన్కుమార్
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, ఆర్ఆర్సీ, రెడ్క్రాస్, సత్యసాయి సేవా సమితిచే రక్తదాన శిబిరం



కార్యక్రమం ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న సత్యసాయి సేవా సంస్థల మెడికల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ధనుంజయ

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త

రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని రక్తదానం మానవాళికి అత్యంత ముఖ్యమైన సామాజిక సేవని సత్యసాయి సేవా సంస్థల మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ ధనుంజయ, రెడ్క్రాస్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, రాష్ట్రపతి అవార్డు గ్రహిత జీవన్కుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రామకృష్ణ అధ్యక్షతన కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, ఆర్ఆర్సీ, రెడ్క్రాస్, సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, రక్తదానం ఆవశ్యకత అనే అంశంపై


రక్తదానం చేస్తున్న వారితో నిర్వాహకులు, అతిధులు

అవగాహన కార్యక్రమం జరుగగా వారు ముఖ్య, విశిష్ట అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. జీవన్కుమార్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తదానం చేయగలిగినవారు దేవుడితో సమానమన్నారు. రక్తదాన శిబిరంలో 30 మంది విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు రక్తదానం చేయగా నిర్వాహకులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తానప్ప, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదినారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వెంకటరాముడు, ఎం.పరమేష్, ఆంగ్ల ఉపాన్యాసకులు ఎస్.నారాయణస్వామి, హిందీ ఉపన్యాసకులు డాక్టర్ జె.కృష్ణవేణి, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ పి.రమేష్బాబు, కె.సుజాత, అర్థశాస్త్ర ఉపన్యాసకులు డాక్టర్ అయ్యన్న, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, సీతారాం గుప్త, గణితశా స్త్ర అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నీటి చలివేంద్రం

-రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన యుపీఎస్ సీఐ బి.మహానంది

ఉరవకొండ, మార్చి 21 ప్రభాతవార్త


నీటి చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న యుపీఎస్ సీఐ బి.మహానంది

పట్టణంలోని స్థానిక ఆర్అండ్బీ అతిధి గృహాం వద్ద ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుద్ధ నీటి చలివేంద్రం ప్రారంభమైంది. చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక యుపీఎస్ సీఐ బి.మహానంది ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ బి.మహానంది మాట్లాడుతూ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వేసవిలో ప్రజల కోసం శుద్ధనీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. వివిధ పనుల కోసం ఇంటినుంచి బయటకు వచ్చే వారికి, రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారికి, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కాగా తొలిరోజు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, కోశాధికారి ఎన్.నారాయణ, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

అగళి, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమలతిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్ ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాలు ఉన్న మహిళలు అర్హులన్నారు. శిక్షణలో చేరు వారు ఆధార్ రేషన్ కార్డులతోపాటు కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. ఈనెల 22వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పేర్ల నమోదు సచివాలయాల్లో చేసుకోవాలన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ....


శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఓ లక్ష్మిప్రసన్న.

కణేకల్లు, మార్చి 21 ప్రభాతవార్త:

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కణేకల్లులో పోషణ్ బి పడాయి బి అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ కార్యాలయం మరియు ఎంపిడిఓ కార్యాలయం నందు ట్రెనింగ్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం మూడు రోజుల పాలు జరుగుతుంది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ శిక్షణ రెండవ రోఉ కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల అందరికి నవచేతన మరియు ఆధార్ శిలా గురించి పూర్తి అవగాహన ఇవ్వడంతో పాటుగా బిడ్డ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి పుట్టిన ఆరు సంవత్సరాల వరకు బిడ్డకు సంబంధించిన పూర్తి సమాచారం మరియు సంరక్షణ సమాచారం మొత్తం కూడా అంగన్వాడీ కార్యకర్త బాధ్యతగా నిర్వహించాల్సి అవసరం ఉటుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ ప్రాముఖ్యత ప్రతి కేంద్రంలో ఖచ్చితంగా ఎడ్యుకేషన్ ప్రతి చైల్డ్కి ఇచ్చే ఉద్దేశంతోటి ట్రెనింగ్ ఇవ్వడం జరిగిందని, శిక్షణలో సూపర్వైజర్లు మరియయు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొంటారన్నారు. మూడు రోజుల శిక్షణా కార్యక్రమం కార్యకర్తలు అందరికి కూడా పూర్తి అవగాహన వచ్చే విధంగా సెషన్స్ ఉంటాయని, ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో మెదడు పెరుగుదల 85శాతం జరుగుతుందన్నారు. ఈ దశలో పిల్లల్లో సమగ్ర అభివృద్ధి జరిగేలా ప్రతీ కార్యకర్త బాధ్యతగా పోషణ అవసరమన్నారు. చదువు అవసరం అనేలా ప్రీ స్కూల్స్ కార్యక్రమాలు జరిపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ విద్యా విధానంలో అంగన్వాడీ లలో ప్రైమరీ 1.2ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా అంగన్వాడీ కార్యకర్తలకి శిక్షణ ఇస్తామని సిడిపిఓ తెలిపారు. బెంగళూరు లో స్టేట్ లెవెల్లో ట్రెనింగ్ అయిన రిసోర్స్ పర్సన్స్ సిడిపిఓ మరియు సూపర్వైజర్స్తో వారికి శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైర్లు గీత, రమాదేవి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసి డ్రైవర్ పై ధాడిని ఖండించిన ఆర్టీసి ఛైర్మెన్ పూల నాగరాజు.

రాయదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త:


పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్న ఆర్టీసి ఛైర్మెన్ పూల నాగరాజు.

ఏపిఎస్ ఆర్టీసి డ్రైవర్ మరియు కేఎస్ఆర్టీసి డ్రైవర్ గొడవ కారణంగా ఏపిఎస్ ఆర్టీసి డ్రైవర్ ఎన్ ఆర్ఎస్రెడ్డి పై ధాడిని ఆర్టీసి ఛైర్మెన్ పూల నాగరాజు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం బెంగళూరులోని మెజిస్టిక్ ఉప్పర్ పెట్ ఓలీస్ స్టేషన్కి వెళ్లి ఆయన పిర్యాదు చేశారు. కేఎస్ ఆర్టీసి డ్రైవర్ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గాయపడిన డ్రైవర్కి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని డిపో ఆర్ఎంకు, డిపో మేనేజర్కు తెలియజేశారు. సంఘటన జరిగిన వెంటనే స్పందించి ఆర్టీసి కార్మికులకు అండగా నిలిచిన ఆర్టీసి ఛైర్మెన్ పూల నాగరాజుకి ఆర్టీసి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎం రవిచంద్రరెడ్డి మరియు ఆర్టీసి డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

# దుర్గం వాల్మీకులకు ఇది ఒక మరుపురాని మధుర జ్ఞాపకం..

న-వాల్మీకి సర్కిల్ అభివృద్ధి కోసం రూ.50లక్షలు సొంత నిధులు.

-ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వాల్మీకులకు హామీ..

-రాయలసీమలో ఎక్కడ లేని విధంగా వాల్మీకి విగ్రహం కళ్యాణదుర్గంలో ఏర్పాటు..

- శ్రీరాముడి రూపంలో ఎమ్మెల్యేగా అమిలినేని వచ్చారు వాల్మీకి సోదరులు హర్షం.

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త:


విగ్రహం ఏర్పాట్లను పరిశీలిస్తున్న వాల్మీకి సోదరులు.

కళ్యాణదుర్గం నియోజకవర్గం వాల్మీకుల సోదరులకు ఇది ఒక మరుపురాని గట్టం. గతంలో వాల్మీకిలను వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి నోచుకోలేదు. కాని కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆ శ్రీరాముడి రూపంలో కళ్యాణదుర్గం వాల్మీకుల కోసం వచ్చారని నియోజకవర్గం వాల్మీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జనాబా మరియు ఓటు బ్యాంకులోనే అత్యధిక మంది వాల్మీకులు ఉన్నారు. కళ్యాణదుర్గం చరిత్రలో ఎవరూ గుర్తింపు ఇవ్వని విధంగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు వాల్మీకులకు ఇచ్చారు. కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ ఆధునికరణకు ఎమ్మెల్యే రూ.50లక్షలు కేటాయించారు. రూ.50లక్షలతో వాల్మీకి సర్కిల్ అందంగా సుందరంగా తీర్చిదిద్దనున్నారు. ఈ అభివృద్ధి దుర్గం చరిత్రలో నిలిచిపోనుంది. రాయలసీమలోనే ఎక్కడ లేని విధంగా అతి పెద్ద విగ్రహం తెప్పించనున్నారు. అందులో భాగంగానే నేడు వాల్మీకి సోదరులు కర్ణాటక ప్రాంతం వెళ్లి విగ్రహ పనులకు పూజలు చేసి వచ్చారు. కాంస్య విగ్రహం ఎమ్మెల్యే చెప్పారని, మాకు రాతి విగ్రహమే కావాలని వాల్మీకి సోదరులు విజ్ఞప్తి మేరకు అతి పెద్ద రాతి విగ్రహం పనులు నేడు ప్రారంభం కానున్నాయి. కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ అంటేనే ప్రత్యేకంగా ఉండేలా డిజెన్ చేస్తున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా వాల్మీకులు శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబుకి ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుతున్నారు.

